

2 లో

కౌడిపల్లి నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన నీరేష్..

- జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ ఐ

సంగారెడ్డి మెదక్

గురువారం 05 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:08

చిలిప్చెడ్ మండలంలో పలు అభివృద్ధి భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నవంబర్ 4 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

బుధవారం చిలిప్చెడ్ మండల కేంద్రంలో మహిళా భవనంతో పాటు,మండల మానవ వనరుల కేంద్రం (ఎం ఆర్ సి),సైన్స్ ల్యాబ్,భవిత కేంద్రం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. విద్యా, మహిళా సంక్షేమం విద్యార్థుల అభ్యున్నతికి ఈ కేంద్రాలుఉపయోగపడనున్నాయని ఏం ఎల్ ఏ సూచించారు.

ఏల్ నీనో ఎఫెక్ట్ నేపథ్యంలో తాగునీటికి ముందస్తు కార్యాచరణ: కలెక్టర్



- డిసెంబర్ తర్వాత సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా నిలిచిపోయే అవకాశం
- ప్రతి నీటి బొట్టు ను ఒడిసి పట్టాలి
- నీటి నిల్వలు, నీటి వనరుల లభ్యతను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలి
- హవేలీ ఘన్పూర్ మండలం సర్ధన గ్రామంలో చెక్ డ్యాం పరిశీలన

02

- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్



కరువు ప్రభావిత రైతుల పంట రుణాల పునర్వ్యవస్థీకరణకు చర్యలు చేపట్టాలి

ఖరీఫ్--2026 కరువు సహాయక చర్యలపై ప్రత్యేక డీసీసీ సమావేశం

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి. :

జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలను పునరుద్ధరించి, రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు అర్హులైన రైతుల పంట రుణాల పునర్వ్యవస్థీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టరేట్ ఏఓ విజయలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ టి. సుధీర్ కుమార్ బ్యాంకు అధికారులకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్--2026 కరువు సహాయక చర్యల్లో భాగంగా ప్రత్యేక డీసీసీ/డీఎల్ఆర్ఎల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కరువు ప్రభావిత మండలాల్లో అర్హులైన రైతుల వ్యవసాయ పంట రుణాల పునర్వ్యవస్థీకరణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

వివరాలు 2లో

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళిక

ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు..

సర్పంచులకు అధికారుల దిశానిర్దేశం

అందోలు, నవంబర్ 04, (ప్రజాజ్యోతి):

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తలెత్తే నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు ముందస్తు కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో తాగునీటి సరఫరా, నీటి వనరుల నిర్వహణపై సమగ్ర ప్రణాళిక రూపొందించేందుకు సర్పంచులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సూచనల ప్రకారం ఏ గ్రామంలో, ఏ నెల నుంచి నీటి సమస్య తలెత్తే అవకాశం ఉందో ముందుగానే గుర్తించాలని సూచించారు. నీటి కొరత ఏర్పడే ప్రాంతాలు, అందుబాటులో ఉన్న వనరులు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లను గుర్తించి అంశాల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సర్పంచులకు వివరించారు. గ్రామాల్లో నీటి వృథాను తక్షణమే అరికట్టి, ప్రతి ఇంటికి నీటి సరఫరా క్రమబద్ధీకరించేలా ఆన్--ఆఫ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.మండల పంచాయతీ అధికారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు అన్ని గ్రామాల్లో ఇంకుడు గుంతలు, బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలు, డ్రెయిన్ ఎండ్ సోక్‌పిట్లను ఏర్పాటు చేసి సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.సమీప భవిష్యత్తులో నీటి సమస్య తీవ్రరూపం దాల్చకుండా ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని, గ్రామస్థాయిలో అవసరమైన ఏర్పాట్లతో సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినయ్ చౌహాన్, సూపరింటెండెంట్ యేసురత్నం, ఏపీవో అర్చన తదితరులు



పాల్గొన్నారు.

ఏల్ నీనో ఎఫెక్ట్ నేపథ్యంలో తాగునీటికి ముందస్తు కార్యాచరణ: కలెక్టర్

మొదటిపేజీ తరువాయి

నవంబర్ 4 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :



ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉండటంతో మెదక్ జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలకు సిద్ధమవుతోంది. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.ఈ నేపథ్యంలో హవేళి ఘన్‌పూర్ మండలం సర్దన గ్రామంలోని చెక్‌డ్యామ్‌ను మిషన్ భగీరథ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం, తాసిల్దార్ సింధు రేణుక , గ్రామ సర్పంచ్ వినోద,ఎలక్ట్రిసిటీ డి .ఈ రామేశ్వర స్వామి, మిషన్ భగీరథ ఈ.ఈ సంపత్ కుమార్,ఇంట్రా డి ఈ నరేష్ గ్రామస్తులతో కలిసి ఆమె బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మిషన్ భగీరథ గ్రిడ్ సిబ్బంది ప్రత్యామ్నాయ నీటి సరఫరాకై ఏర్పాటుచేసిన మ్యాప్ పరిశీలిస్తూ పలు కీలక సూచనలు చేశారు డిసెంబర్ తర్వాత సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా నిలిచిపోయే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమస్యను ముందుగానే అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెదక్ జిల్లాకు రూ.42 కోట్ల నిధులు మంజూరు చేసిందని కలెక్టర్ వెల్లడించారు.ఈ సందర్భంగా సర్దన చెక్‌డ్యామ్ వద్ద ప్రత్యేక గ్రిడ్ ఏర్పాటు చేసి, అక్కడి నుంచి సుమారు 3.5 కిలోమీటర్ల మేర జక్కన్నపేట గ్రామం వరకు పైప్‌లైన్ కనెక్షన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా 33 గ్రామాలకు ప్రతిరోజూ ఒక్కొక్కరికి 55 లీటర్ల చొప్పున తాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు.అంతేకాకుండా సర్దన డ్యామ్‌తో పాటు పొడ్చాన్‌పల్లి, కొత్తపల్లి, మిన్‌పూర్ చెక్‌డ్యామ్‌ల వద్ద కూడా గ్రిడ్ వ్యవస్థలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ నీటి వనరులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.ఏల్ నీనో ఎఫెక్ట్ ఉన్న నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ సూచించారు.గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న మిషన్ భగీరథ నల్లాలను డమ్మీ చేయాలని, దీని వల్ల నేటి వృధాను అరికట్టాలనిసూచించారు.సంబంధిత సర్పంచులు గ్రామాలలో గ్రామసభలలో తీర్మానించుకొని సింగిల్, త్రీఫేస్ మోటార్లు నిర్దిష్ట సమయంలోనే ఆన్ చేసి నీటి విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మిగతా సమయాలలో మోటార్ ఆఫ్ చేసి పెట్టుకోవాలన్నారు ఇందువల్ల బోర్లలో భూగర్భ జలాలు సమృద్ధిగా పెరుగుతాయన్నారు. అంతేకాకుండా విద్యుత్ పొదుపుఅవుతుందన్నారు. గ్రామాలలో ఉన్న త్రీఫేస్ మోటార్ నుండి నీటిని . ఓ.హెచ్ . ఆర్ ట్యాంక్ కి వినియోగించుకోవాలని త్రీఫేస్, సింగల్ ఫేస్ కరెంటు మరమ్మత్తులు గ్రామాలలో బోర్లు ఫ్లసింగ్ , డిపెన్ నింగ్ , హై రింగ్ సంబంధిత విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి లభ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా పరిస్థితులను నిరంతరం అంచనా వేస్తూ, దీర్ఘకాలిక సమస్యలు ఉన్న ఆవాసాల్లో సరఫరా అంతరాయాలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కరువు ప్రభావిత రైతుల పంట రుణాల పునర్వ్యవస్థీకరణకు చర్యలు చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ ఏఓ విజయలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ టి. సుధీర్ కుమార్, ఆర్‌బీఐ ఎల్‌డీఓ వి. ప్రదీప్ చంద్ర, నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ, వ్యవసాయ శాఖ అదనపు డీఏ బి. శ్రీదేవి, వివిధ బ్యాంకుల అధికారులు హాజరయ్యారు. కరువు ప్రభావిత మండలాల్లోని అర్హులైన రైతుల పంట రుణాలను నిబంధనల ప్రకారం పునర్వ్యవస్థీకరించడం, రుణాల తిరిగి చెల్లింపు గడువును పొడిగించడం,తాత్కాలిక వాయిదా సదుపాయం) కల్పించే అంశాల పై సమీక్షించారు . ఈ సందర్భంగా ఏఓ విజయలక్ష్మి మాట్లాడుతూ భారతీయ రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాలు, సంబంధిత బ్యాంకుల పాలక మండళ్లు ఆమోదించిన విధానాలకు అనుగుణంగా అర్హులైన రైతులకు సహాయక చర్యలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. పంట రుణాల పునర్వ్యవస్థీకరణకు అవసరమైన రైతుల వివరాలను సక్రమంగా సేకరించి, భద్రపరిచి, నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.లీడ్ బ్యాంక్ మేనేజర్ టి. సుధీర్ కుమార్ మాట్లాడుతూ , ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2026 వరకు రెండు త్రైమాసికాల్లో జిల్లాలోని బ్యాంకులు మొత్తం 1,20,065 ఖాతాల ద్వారా రూ.2,520.18 కోట్ల పంట రుణాలను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని మొత్తం 28 మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా గుర్తించగా, వాటిలో 2 మండలాలు తీవ్ర కరువు ప్రభావిత మండలాలుగా, 26 మండలాలు మోస్తరు కరువు ప్రభావిత మండలాలుగా గుర్తించినట్లు వివరించారు. పంట రుణాల పునర్వ్యవస్థీకరణ మాత్రమే ఈ ప్రక్రియలో భాగమని, దీనిని రుణమాఫీ పథకంగా భావించరాదని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్‌బీఐ ఎల్‌డీఓ వి. ప్రదీప్ చంద్ర, నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ, వ్యవసాయ శాఖ అదనపు డీఏ బి. శ్రీదేవి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొడిపల్లి నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన నీరేష్..

మొదటిపేజీ తరువాయి

నవంబర్ 4 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

కొడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నూతన బాధ్యతలు స్వీకరించిన నీరేష్ బుధవారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ను జిల్లా పోలీస్ కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి మొక్కను అందజేశారు. కొడిపల్లి పోలీస్ స్టేషన్‌లో గతంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన అమర్ జిల్లా పోలీస్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెంపొందించేలా అంకితభావంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్ఐ నీరేష్‌కు సూచించారు.

శాంతిభద్రతల కోసం ఖాకీల వేట..
తూప్రాన్‌లో భారీ కార్డన్ సెర్చ్

- 105 మంది సిబ్బందితో కాలనీలో పోలీసుల క్షేత్రస్థాయి పరిశీలన
- 450కి పైగా నివాసాల తనిఖీ.. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 64 వాహనాల స్వాధీనం
- సీసీఎస్, షీ టీమ్స్, డాగ్ స్క్వాడ్ భాగస్వామ్యంతో ప్రత్యేక నిఘా
- మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్,





తూప్రాన్, నవంబర్ 04

(ప్రజాజ్యోతి):

నేరగాళ్ల గుండెల్లో గుబులు పుట్టించేలా, అసాంఘిక శక్తుల కదలికలకు చెక్ పెట్టేలా మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో పోలీసులు భారీ స్థాయిలో మెరుపు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు భద్రతపై భరోసా కల్పించడమే లక్ష్యంగా పట్టణంలోని 2బీహెచ్‌కే కాలనీలో బుధవారం విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ భారీ ఆపరేషన్‌లో సుమారు 105 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని 450కు పైగా ఇళ్లను జల్లెడ పట్టారు. ఇంటింటికీ వెళ్లి నివాసితుల వివరాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 61 ద్విచక్ర వాహనాలు, 3 త్రిచక్ర వాహనాలు కలిపి మొత్తం 64 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

డాగ్ స్క్వాడ్‌తో డ్రగ్స్‌పై నిఘా.. ఫింగర్‌ప్రింట్లతో నేరస్థుల గుట్టురట్టు

తనిఖీల్లో ప్రత్యేకంగా నార్కోటిక్ డాగ్ ‘జూబి’ని రంగంలోకి దించి ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ఉనికిపై క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. మరోవైపు ఆధునిక ఫింగర్‌ప్రింట్ డివైజ్‌ల సహాయంతో వ్యక్తుల వేలిముద్రలను పరిశీలించి, గతంలో నేరాలకు పాల్పడిన పాత నేరస్థుల వివరాలను గుర్తించే ప్రక్రియ చేపట్టారు. సీసీఎస్, షీ టీమ్స్, డాగ్ స్క్వాడ్ బృందాల భాగస్వామ్యంతో తనిఖీలను మరింత పకడ్బందీగా నిర్వహించారు.



ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం: అదనపు ఎస్పీ

ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, తూప్రాన్ పట్టణంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు నివసిస్తున్న నేపథ్యంలో వారి భద్రతకు విఘాతం కలిగించే వ్యక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి కట్టడి చేయడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.పోలీసుల తనిఖీలు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడానికి కాదని, వారి ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడానికేనని స్పష్టం చేశారు. కాలనీల్లో నివసించే వారి వివరాలను పరిశీలిస్తూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తామని వెల్లడించారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే తక్షణమే సమాచారం అందించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో నేరరహిత సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఇన్‌స్పెక్టర్ వెంకటరాజ్ గౌడ్, నర్సాపూర్ సీఐ రంగకృష్ణ, పలువురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

పైతర గ్రామంలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమం....

– భూసుపోషణ, భూసంరక్షణపై రైతులకు అవగాహన....



కొల్చారం, నవంబర్04(ప్రజా జ్యోతి)

కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూసుపోషణ, భూసంరక్షణ, పంటల సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటలైన జొన్న, మొక్కజొన్న, కుసుమ, పొద్దుతిరుగుడు, అపరాలు వంటి పంటలను సాగు చేయాలని వ్యవసాయ అధికారులు సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూమి సారాన్ని కాపాడుకోవాలని తెలిపారు. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతుల్లో భాగంగా పచ్చిరొట్ట పంటలు, జీవ ఎరువులు, సూక్ష్మ పోషకాలను వినియోగిస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వివరించారు. అలాగే మట్టి నమూనాల సేకరణ, పరీక్షల విధానం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేశారు. మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా పంటలకు అవసరమైన పోషకాలను అందిస్తూ సమర్థవంతమైన పోషక యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, తునికి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రవి, గ్రామ ఉపసర్పంచ్ ఆరట్ల సుధాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి అమృత్, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



వ్యక్తి మృతికి విద్యుత్ శాఖకు ఎలాంటి సంబంధంలేదు.

- ఆసుపత్రి సిబ్బందినిర్లక్ష్యమే

- విద్యుత్ ఎస్ ఈ నారాయణ నాయక్...

నవంబర్ 4 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలో ఈనెల రెండో తేదీన రాత్రి 9:30 గంటల సమయంలో చికిత్స కోసం వచ్చిన తిరుపతి కిషన్ మృతికి విద్యుత్ శాఖకు ఎలాంటి సంబంధం లేదని మెదక్ విద్యుత్ ఎస్ ఈ నారాయణ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీన సాయంత్రం 6:30 గంటల సమయంలో గవర్నమెంట్ హాస్పిటల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోగా ఎఫ్ఓసి నెంబర్ కు సుమారు ఏడున్నర గంటల సమయంలో ఫోన్ కాల్ చేయడం జరిగింది. మా సిబ్బంది వెళ్లి పరీక్షించగా మీటర్ ఏలాంటి సమస్య లేకపోవడంతో పాటు డయాసిస్ కేంద్రానికి తప్ప మిగతా అన్ని భవనాలకు విద్యుత్ సరఫరా అయింది. డయాలసిస్ కేంద్రానికి వెళ్లే కేబుల్ ను మార్చుకోమని సంబంధిత జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కు మా సిబ్బంది తెలియజేయడం జరిగింది. అనంతరం వారు ప్రవేట్ ఎలక్ట్రిషన్ తో మరమ్మతులుచేయించుకునే సమయంలో ఆస్పత్రికి సంబంధించిన జనరేటర్ ను సైతం నిలిపివేసి పనులు చేపట్టారు. అదే సమయంలో అనగా సుమారు రాత్రి 9:30 గంటల సమయంలో మృతుడు తిరుపతి కిషన్ రోడ్డు ప్రమాదంలో గాయపడగ చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. అతనికి చికిత్స అందించడం కంటే మరమ్మత్తులకే ప్రాధాన్యం ఇచ్చిన ఆస్పత్రి అధికారులు, సిబ్బంది జనరేటర్ ను ఆన్ చేసి విద్యుత్ పునరుద్ధరించలేకపోయారు. ఫలితంగా సకాలంలో చికిత్స అందక అతడు మరణించడం జరిగింది. అంతేకానీ విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఏ మాత్రం లేదని ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ ఎస్ ఈ నారాయణ నాయక్ స్పష్టం చేశారు.



ఎండిన వరి పంటలకు నష్టపరిహారం అందించాలి

- జిల్లాలోని అన్ని గ్రామాల్లో పంట నష్టం సర్వే చేపట్టాలి: మైసయ్య యాదవ్

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 04:

మెదక్ జిల్లాలో ఎండిపోయిన వరి పంటలపై అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి రైతులకు నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు అక్కమొల్ల మైసయ్య యాదవ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 21 మండలాలు ఉండగా,కేవలం ఒకే ఒక్క మండలం మనోహరాబాద్‌ను కరువు మండలంగా ప్రకటించడం బాధాకరమన్నారు.మిగతా 20 మండలాల్లోనూ ఎండిపోయిన వరి పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు.మరో వారం,పది రోజుల్లో వరి కోతలు పూర్తయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకొని మెదక్ జిల్లా రైతుల సమస్యలను పరిష్కరించాలని మైసయ్య యాదవ్ కోరారు.



జిల్లా పద్మశాలి వికలాంగుల సంక్షేమ కన్వీనర్ గా చిప్ప కృష్ణ నియామకం

- మ్యాకల జయరాములు మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు

నవంబర్ 4 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మెదక్ జిల్లా పద్మశాలి సంఘం సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయరాములు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ..పద్మశాలి కుల బాంధవుల ఐక్యతే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అనంతరం మెదక్ జిల్లా పద్మశాలి వికలాంగుల సంక్షేమకన్వీనర్ గా చిప్ప కృష్ణను నియమిస్తూ నియామక పత్రాన్ని వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చిప్ప కృష్ణ కార్యవర్గం తనను గుర్తించి తనకు బాధ్యతలు అప్పగించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. వికలాంగుల సంక్షేమమే ధ్యేయంగా, ప్రభుత్వం ద్వారా వికలాంగులకు రావాల్సిన అన్ని సంక్షేమ పథకాలను పద్మశాలీవికలాంగులకు అందజేయడమే లక్ష్యంగా పనిచేస్తానని



తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు జయరాములను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి వనం నర్సింలు, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రమేష్, మెదక్



జిల్లా పద్మశాలి సంఘం యువత అధ్యక్షులు పోల నవీన్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, మాజీ ఎంపీపీ సిలువేరి అంజయ్య, గజేంద్ర దంతాన్ పల్లి సర్పంచ్, పిసికే నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి విశేష కృషి

- జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సువాసిని రెడ్డి

నవంబర్ 4 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :





గ్రంథాలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సుహాసిని రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ, మెదక్ లో సాధారణ సర్వసభ్య సమావేశం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సుహాసిని రెడ్డి కార్యదర్శి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సమావేశంలో గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి సంబంధించి దాదాపు 21 అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు అయిన జిల్లా స్థాయి అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు కార్యక్రమంలో భాగంగా పాఠకుల కోసం ఎల్నినో సందర్భంగా నీటి పొదుపు కార్యక్రమంలో భాగంగా నీటి వనరులు సద్వినియోగం చేసుకుంటూ తగిన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఏర్పాటు కార్యక్రమాన్ని గ్రంథాలయంలో మంచి నీటి సౌకర్యం అందించాలని స్వయంగా సంస్థ నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సౌకర్యాన్ని గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు, కార్యదర్శి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి సమక్షంలో ప్రారంభోత్సవం చేయడం జరిగింది.

శెట్టిపల్లి కలాన్‌లో అటవీ భూ హద్దుల పరిశీలన

- రైతులతో మాట్లాడి సమస్యలకు తావులేకుండా హద్దుల గుర్తింపు

వెల్దుర్తి (ప్రజాజ్యోతి) నవంబర్ 04:





వెల్దుర్తి: మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శెట్టిపల్లి కలాన్ గ్రామంలో భూ రీ సర్వే ప్రక్రియలో భాగంగా రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం.డి. హైమద్ పాషా మాట్లాడుతూ, రీ సర్వే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా హద్దులను నిర్ధారించాలని తెలిపారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, భూ సరిహద్దుల విషయంలో ఎలాంటి అపోహలకు తావులేకుండా స్పష్టత తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఫారెస్ట్ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల నూతన భవననిర్మాణభూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవంబర్ 4 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

చిలిప్‌చెడ్ మండలం జగ్గంపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ ప్రవంతి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.



దీపావళి టపాకాయల విక్రయాలకు దరఖాస్తుల ఆహ్వానం

రేపు మధ్యాహ్నం 3 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలి..

లాటరీ ద్వారా దుకాణాలకు స్థలాల కేటాయింపు

అందోలు, నవంబర్ 04, (ప్రజాజ్యోతి):

దీపావళి పండుగ నేపథ్యంలో అందోల్--జోగిపేట పురపాలక సంఘం పరిధిలో టపాకాయల విక్రయాలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు పట్టణ పరిధిలో టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు జరపాలనుకునే వ్యాపారులు ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు పురపాలక సంఘ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసుకున్న వారికి అదే రోజు లాటరీ పద్ధతిలో టపాకాయల దుకాణాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించనున్నట్లు వెల్లడించారు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత అందే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. పండుగ సందర్భంగా నిబంధనలకు అనుగుణంగా విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా, సంబంధిత అనుమతులు, లైసెన్సులు లేకుండా టపాకాయల విక్రయాలు జరిపితే బాధ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ఆసక్తి గల వ్యాపారులు గడువులోగా దరఖాస్తు చేసుకొని స్థల కేటాయింపు ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు.

బాబాల వేషంలో వచ్చి మోసం..

9 గ్రాముల బంగారం, రూ.45 వేల నగదు అపహరణ

- దోషం ఉందంటూ నమ్మించి పూజల పేరుతో మాయమాటలు..

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

- ఎస్ఐ మహేష్

కల్వర్ /సిర్గాపూర్, నవంబర్ 4, ప్రజాజ్యోతి :

బాబాల వేషంలో గ్రామాల్లోకి వచ్చి అమాయక ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిర్గాపూర్ ఎస్ఐ మహేష్ సూచించారు. మండలంలోని ఉజలంపాడు గ్రామంలో కొంతమంది వ్యక్తులు బాబాలమంటూ బిక్షాటన చేస్తూ గ్రామంలో తిరిగారు. ఈ క్రమంలో యాదవరావు వాచవతి దంపతుల ఇంటికి వెళ్లి, ఆయన భార్యకు దోషం ఉందని, ప్రత్యేక పూజలు చేయించాలని మాయమాటలతో నమ్మించారు.పూజల పేరుతో ఆమె వద్ద ఉన్న 9 గ్రాముల బంగారం, రూ.45 వేల నగదును తీసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ , బాబాలమని, పూజలు చేస్తామని చెప్పే అపరిచితుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఇలాంటి వ్యక్తుల మాయమాటలకు ఆకర్షితులు కాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ప్రజల అప్రమత్తతే ఇలాంటి మోసాల నివారణకు ఉత్తమ మార్గమని తెలిపారు.

జాతీయ వుషూ ఛాంపియన్‌షిప్‌లో జహీరాబాద్ విద్యార్థుల సత్తా!

- తెలంగాణ జట్టు తరఫున జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన శ్లోక్ సాగర్, ఉమా మహేశ్వరి



జహీరాబాద్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి న్యూస్)

జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో జహీరాబాద్ పట్టణానికి చెందిన విద్యార్థులు తమ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చు కున్నారు. తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో నిర్వహించిన 25వ జూనియర్ జాతీయ వుషూ ఛాంపియన్‌షిప్--2026లో జహీరాబాద్‌కు చెందిన వజ్ర వీర మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు శ్లోక్ సాగర్, ఉమా మహేశ్వరి తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ పోటీల్లో శ్లోక్ సాగర్ 6.98 పాయింట్లు, ఉమామహేశ్వరి 6.86 పాయింట్లు సాధించి ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయి వేదికపై తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం ద్వారా జహీరాబాద్ పట్టణానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తి పెంచుకుని, నిరంతర సాధనతో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వజ్ర వీర మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్లు శంకర్ సాగర్, సిద్ధా రెడ్డి మరియు కోచ్ సంధ్య చౌహాన్ క్రీడా కారులను అభినందించారు. భవిష్యత్తులో మరింత పట్టుదలతో సాధన చేసి ఉన్నత స్థాయి పోటీల్లో విజయాలు సాధించాలని, జహీరాబాద్ పట్టణంతో పాటు సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల వారి తల్లిదండ్రులు, అకాడమీ నిర్వాహకులు, శిక్షకులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ..!

- పేద చిన్నారులకు మరిన్ని సేవా కార్యక్రమాలు

జహీరాబాద్, నవీంబర్ 04(ప్రజా జ్యోతి న్యూస్)

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని సామాజికవేత, ఇండస్ యూనివర్సల్ పాఠశాల వ్యవస్థాపకులు ఆర్. లింగారెడ్డి పేర్కొన్నారు.





బుధవారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం చిలేపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు పాఠశాల తరఫున క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఒక్కో విద్యార్థికి బుధవారం, శనివారం ధరించేందుకు రెండు జతల దుస్తులను అందజేశారు. భవిష్యత్తు లోనూ పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని లింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆఫీస్ పాటిల్, నాయకులు కే. మైపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, కే. భూపతి రెడ్డి, కుత్బుద్దీన్, ఆరిఫ్, సద్దాం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాసిల్దార్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానకార్యక్రమం

నవంబర్ 4 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

కొల్చారం తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన గిర్దవార్ విద్యా మరియు ఎంపీ ఎస్ఓ కృష్ణ మండలం నుండి బదిలీ అయిన సందర్భంగా, వారిని తహసీల్దార్ శ్రీనివాస్ చారి శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ నాగవర్ధన్ కార్యాలయ సిబ్బంది మరియు జీపీఓలు పాల్గొన్నారు.వారిద్దరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు, ఉన్నత పదవులు లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామనీ తెలిపారు.



బీబీపేట్ పంచాయతీ పనులపై వివాదం

ఎంబీ రికార్డుల్లో అధిక మొత్తాలు నమోదు చేశారంటూ వార్డు సభ్యుల ఆరోపణ..

అవకతవకలు జరగలేదన్న ఏఈ

కల్హేర్, నవంబర్ 4, ప్రజాజ్యోతి:

సంగారెడ్డి జిల్లాలో నీ కల్హేర్ మండలంలోని బీబీపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయ మరమ్మతుల పనులపై వివాదం నెలకొంది. సుమారు రూ.30 వేల విలువైన పనులు మాత్రమే చేపట్టగా, రూ.1.25 లక్షల మేర ఎంబీ (మెజర్‌మెంట్ బుక్) రికార్డులు నమోదు చేశారని పంచాయతీ వార్డు సభ్యులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అనిల్ రెడ్డి, చంద్రశేఖర్, అశోక్, సందీప్, అబ్రహం తదితర వార్డు సభ్యులు డిమాండ్ చేశారు.



ఈ ఆరోపణలపై పంచాయతీరాజ్ ఏఈ వినయ్ కుమార్ స్పందిస్తూ ..


ప్రభుత్వం నిర్ణయించిన ధరల సూచీ ప్రకారమే మరమ్మతు పనులు చేపట్టామని, ప్రజాధనం దుర్వినియోగం కాలేదని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అవకతవకలు జరగలేదని, వార్డు సభ్యులు చేస్తున్నవి కేవలం ఆరోపణలు మాత్రమేనని తెలిపారు.

ఉపాధి హామీ పనులపై రేపు సోషల్ ఆడిట్ ఓపెన్ ఫోరం

2025--26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై బహిరంగ విచారణ

అందోలు, నవంబర్ 04, (ప్రజాజ్యోతి):

మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా నవంబర్ 5న ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఓపెన్ ఫోరం ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ బహిరంగ విచారణలో ఆయా గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులు, వాటి అమలు తీరు, ఖర్చులు, కూలీలకు కల్పించిన పనిదినాలు తదితర అంశాలపై సమీక్షించనున్నారు. పనుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధారించడంతో పాటు ఏవైనా అవకతవకలు, లోపాలు ఉంటే వాటిని వెలుగులోకి తీసుకురావడానికి సోషల్ ఆడిట్ ఓపెన్ ఫోరం కీలకం కానుంది.కావున సంబంధిత గ్రామపంచాయతీల ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ కూలీలు, ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై తమ అభిప్రాయాలు, ఫిర్యాదులను తెలియజేయాలని అధికారులు సూచించారు.



మండల ప్రజా పరిషత్ కార్యాలయము :: ఆందోల్

Lr.No: EGS/SA 15th Round/2026. తేది: 05.11.2026

సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఆహ్వానము

విషయము:- మండల ప్రజా పరిషత్ కార్యాలయము, ఆందోల్ మండలం – VBG RAM G– 16వ, విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక సభకు హాజరు కావలసిందిగా కోరుట గురించి.

*****

పై విషయమును అనుసరించి తమరికి తెలియజేయునది ఏమనగా, ఆందోల్ మండలంలోని అన్ని గ్రామాలలో 01.04.2025 నుండి 31.03.2026 వరకు జరిగిన VBG RAM G సంబంధించి 16వ, విడత సామాజిక తనిఖీ నిర్వహించబడుతున్నది. సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల వారీగా తనిఖీ నిర్వహించి తుది నివేదిక సమర్పించుటకై మండల స్థాయి ప్రజా వేదికను ఆందోల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో తేదీ: 05.11.2026 రోజు ఉదయం 10:00 గంటలకు నిర్వహించబడును.

కావున ఈ కార్యక్రమమునకు తమరు తప్పనిసరిగా సకాలంలో హాజరై ప్రజా వేదికను విజయవంతం చేయగలరని కోరడమైనది.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి
మండల ప్రజా పరిషత్, ఆందోల్.

దీని ప్రతులు:

శ్రీయుత గౌరవ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు, ఆందోల్ నియోజకవర్గ శాసన సభ్యులు గారు.
శ్రీయుత గౌరవ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గారు.
శ్రీయుత గౌరవ జిల్లా కలెక్టర్, సంగారెడ్డి గారికి.
శ్రీయుత గౌరవ అదనపు కలెక్టర్, సంగారెడ్డి గారికి.
శ్రీయుత గౌరవ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ప్రజా పరిషత్, సంగారెడ్డి గారికి.
శ్రీయుత గౌరవ DRDO, DRDA కార్యాలయము, సంగారెడ్డి గారికి.
శ్రీయుత గౌరవ అందరు గ్రామ సర్పంచులకు.
శ్రీయుత గౌరవ Addl. DRDO, సంగారెడ్డి గారికి.
శ్రీయుత గౌరవ సూపరింటెండెంట్, తపాలా శాఖ, సంగారెడ్డి గారికి.
శ్రీయుత గౌరవ ప్రత్యేక అధికారి, ఆందోల్ గారికి.
శ్రీయుత గౌరవ తహశీల్దార్, ఆందోల్ గారికి.
శ్రీయుత గౌరవ సహాయ పథక సంచాలకులు, DRDA సంగారెడ్డి క్లస్టర్ గారికి.
శ్రీయుత గౌరవ PR AE, ఆందోల్ గారికి.
శ్రీయుత గౌరవ Irrigation AE, ఆందోల్ గారికి.
శ్రీయుత గౌరవ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఆందోల్ గారికి.
శ్రీయుత గౌరవ ఏ.పి.యం., ఆందోల్ గారికి.
శ్రీయుత గౌరవ అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆందోల్ మండలం గార్లకు.
శ్రీయుత గౌరవ ఎన్.పి.యం. మరియు అందరు బ్రాంచ్ పోస్ట్ పోస్టర్లు, ఆందోల్ మండలం గార్లకు.
శ్రీయుత గౌరవ అందరు స్థానిక పత్రికా విలేఖరులు, ఆందోల్ మండలం గార్లకు.

క్రీడారంగంలో గ్రామీణ విద్యార్థుల సత్తా..

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ప్రణయ్, మానసలకు ఘన సన్మానం

ఉత్తమ ప్రతిభ కనబరిస్తే ఇద్దరికీ తలా

రూ.10 వేల ప్రోత్సాహక బహుమతి ప్రకటించిన సర్పంచ్ సాయి కిరణ్

అందోలు, నవంబర్ 04, (ప్రజాజ్యోతి):

గ్రామీణ ప్రాంతాల్లోనూ క్రీడా ప్రతిభకు కొదవ లేదని నిరూపిస్తూ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన నేరడిగుంట గ్రామ విద్యార్థులు ప్రణయ్, మానసలకు గ్రామంలో ఘన సన్మానం నిర్వహించారు. కబడ్డీ క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది విద్యార్థుల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రోత్సాహం, శిక్షణ, అవకాశాలు లభిస్తే వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు. చదువుతోపాటు క్రీడలకు కూడా విద్యార్థులు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే మనస్తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సాధారణ విషయం కాదని, విద్యార్థుల కృషి, పట్టుదలకు ఇది నిదర్శనమని కొనియాడారు.రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రణయ్, మానసలు తమ ప్రతిభను చాటుకుని విజయం సాధించాలని, తద్వారా నేరడిగుంట గ్రామానికి మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే ఇద్దరు క్రీడాకారులకు తలా రూ.10 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేస్తానని సర్పంచ్ సాయి ప్రకటించారు. గ్రామంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, యువతను



గుర్తించి ప్రోత్సహించడంతోపాటు వారి ఉన్నతికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని సర్పంచ్ భరోసా ఇచ్చారు.గ్రామీణ విద్యార్థుల క్రీడా ప్రతిభను గుర్తించి ఈ విధంగా సన్మానించడంతోపాటు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఇతర విద్యార్థులకు సైతం క్రీడల పట్ల ఆసక్తి పెంచి, మరింత ఉత్సాహంతో ముందుకు సాగేందుకు స్ఫూర్తినిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈశ్వర్, వార్డు సభ్యుడు బోయిని శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి

ఎల్నినో ప్రభావంతో రానున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

కల్హేర్ ఉపసర్పంచ్ పెరుమాళ్ల మహేష్ పిలుపు

కల్హేర్, నవంబర్ 4, ప్రజాజ్యోతి:

విద్యుత్, నీటిని అవసరమైన మేరకే వినియోగిస్తూ వాటి వృథాను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కల్హేర్ గ్రామ ఉపసర్పంచ్ పెరుమాళ్ల మహేష్ అన్నారు. రానున్న వేసవిలో ఎల్నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇప్పటి నుంచే నీరు, విద్యుత్ పొదుపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.అవసరం లేని విద్యుత్ దీపాలు, విద్యుత్ పరికరాలను వెంటనే ఆపివేయాలని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా రైతులు వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేసి మంచి దిగుబడులు సాధించే దిశగా ఆలోచించాలన్నారు. వ్యవసాయానికి అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా ఉపయోగించుకోవాలని సూచించారు.పాడి పశువుల సంరక్షణ, ఇంటి అవసరాలు, వాహనాల శుభ్రత, పెరట్లో పెంచే పూల మొక్కలకు నీటిని వినియోగించే సమయంలో వృథాను అరికట్టాలన్నారు. సాధ్యమైనంత వరకు డ్రిప్ పద్ధతిని అనుసరిస్తూ మొక్కలకు అవసరమైన మేరకే నీటిని అందించాలని తెలిపారు. నీటి ప్రతి చుక్కను విలువైనదిగా భావించి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలన్నారు.అలాగే వేసవి ఎండల తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని, బయటకు వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకుని వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ప్రజలు



సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తక్కువ వనరులతో ఎక్కువ ప్రయోజనం పొందడం, నీరు--విద్యుత్‌ను బాధ్యతాయుతంగా వినియోగించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, ఈ విషయంలో కల్హేర్ గ్రామ ప్రజలు ఆదర్శంగా నిలవాలని ఉపసర్పంచ్ పెరుమాళ్ల మహేష్ ఆకాంక్షించారు.

మూత్రాశయ సమస్యలకు

సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం

6, 5 సెంటీమీటర్ల పరిమాణంలో


ఉన్న మూత్రాశయ రాళ్లను విజయవంతంగా తొలగింపు

2025 నుంచి ఇప్పటివరకు

1,451 మందికి ఓపీ సేవలు.. 16 శస్త్రచికిత్సలు

డాక్టర్ ఎస్. ఆనంద్ ఆధ్వర్యంలో యూరాలజీ ప్రత్యేక వైద్య సేవలు









కల్హేర్, సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి:

మూత్రాశయం, మూత్రపిండాలు, మూత్రనాళ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. యూరాలజీ విభాగం ద్వారా ప్రత్యేక వైద్య సేవలు అందిస్తుండటంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఊరట లభిస్తోంది. గతంలో ఇలాంటి వ్యాధులకు చికిత్స పొందేందుకు హైదరాబాద్‌లోని ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వచ్చేది. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రత్యేక వైద్యం అందుతుండటంతో రోగులకు ఆర్థిక భారం తగ్గుతోంది.

డాక్టర్ ఎస్. ఆనంద్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య సేవలు

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో యూరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ఆనంద్ ఆధ్వర్యంలో మూత్ర సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు, అవసరమైన చికిత్సలు అందిస్తున్నారు. మూత్ర విసర్జనలో ఇబ్బందులు, తరచుగా మూత్రం రావడం, మంట, నొప్పి, మూత్రంలో రక్తం పడటం, మూత్రపిండాలు, మూత్రాశయంలో రాళ్లు, ప్రోస్టేట్ గ్రంథి సమస్యలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి.

భారీ పరిమాణంలో ఉన్న మూత్రాశయ రాళ్ల తొలగింపు

యూరాలజీ విభాగంలో క్లిష్టమైన సమస్యలకు సైతం అవసరమైన శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారు. జోగిపేటకు చెందిన శ్రీనివాస్ మూత్ర విసర్జన సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, వైద్య పరీక్షల్లో ఆయన మూత్రాశయంలో 6 సెంటీమీటర్ల పరిమాణంలో రాయి ఉన్నట్లు గుర్తించారు. అనంతరం శస్త్రచికిత్స నిర్వహించి రాయిని విజయవంతంగా తొలగించారు.అదేవిధంగా శివంపేట మండలం గూడూరుకు చెందిన పోచమ్మకు మూత్రాశయంలో ఏర్పడిన 5 సెంటీమీటర్ల రాయిని కూడా శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇలాంటి ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉండటం విశేషం.

1,451 మందికి ఓపీ సేవలు.. 16 శస్త్రచికిత్సలు

2025 సంవత్సరం నుంచి ఇప్పటివరకు యూరాలజీ విభాగం ద్వారా మొత్తం 1,451 మందికి ఔట్ పేషెంట్ (ఓపీ) వైద్య సేవలు అందించారు. వీరిలో 924 మంది పురుషులు, 527 మంది మహిళలు ఉన్నారు. ఇదే సమయంలో 16 శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ ప్రత్యేక వైద్య సేవలు ఎంతో ప్రయోజనకరంగా మారాయి.

లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

మూత్ర విసర్జన సమయంలో మంట, నొప్పి, తరచుగా మూత్రం రావడం, మూత్రం సరిగా రాకపోవడం, మూత్రంలో రక్తం కనిపించడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని డాక్టర్ ఎస్. ఆనంద్ సూచిస్తున్నారు. శరీర అవసరానికి తగినంత నీరు తాగడం, మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకోకపోవడం, వైద్యుల సలహా లేకుండా సొంతంగా మందులు వాడకపోవడం వంటి జాగ్రత్తలు పాటించాలన్నారు.మూత్రపిండాల్లో రాళ్ల సమస్య ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందాలని, మధుమేహం, రక్తపోటు ఉన్నవారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే భవిష్యత్తులో ఎదురయ్యే తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న యూరాలజీ ప్రత్యేక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరుతున్నారు.